# మలిదశ ఉద్యమ నేతకు

# దక్కిన గౌరవం

## జిల్లా అధికార ప్రతినిధిగా జేవీఎస్ చౌదరి

- నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా
- పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తా
- ప్రముఖ విద్యా సంస్థల అధినేత, పార్టీ అధికార ప్రతినిధి జేవీఎస్ చౌదరి
- పార్టీలో పదవుల పండుగ ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షుడు రేగా
- జిల్లాలో మరికొందరికి దక్కిన అవకాశం




**శామ్, ఏప్రిల్10(కెరటం ప్రతినిధి)**

ప్రముఖ విద్యా సంస్థల అధినేత, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు జేవీఎస్ చౌదరికి బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతినిధిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ అధికార ప్రతినిధిగా నియమిస్తున్నట్టు బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రముఖ విద్యా సంస్థల అధినేత, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతినిధి జేవీఎస్ చౌదరి మాట్లాడుతూ విద్యా సంస్థల ద్వారా ఎందరో నిరుపేద విద్యార్థులకు విద్యను అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నామని, జేవీఆర్ యూత్ ఆధ్వర్యంలో సైతం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎందరికో బాసటగా నిలిచామన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో మంచి కార్యక్రమాలు చేపట్టనున్నామని తెలిపారు. నిరుపేదలకు మేము ఎల్లప్పుడూ వెన్నంటే ఉంటామని, వారి కోసం అహర్నిశలు కష్టపడతానని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు చేయాల్సింది చాలా ఉందన్నారు. తన పైన నమ్మకంతో జిల్లా అధికార ప్రతినిధిగా బాధ్యతలు అప్పుచెప్పడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, జిల్లాలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని, రాబోవు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పనిచేస్తామని న్నారు. ఈ సందర్భంగా పార్టీ అధికార ప్రతినిధిగా నియమించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారావులకు ధన్యవాదాలు తెలియజేశారు.

### జిల్లాలో మరికొందరికి దక్కిన అవకాశం

బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతినిధులుగా బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారావు జిల్లాలో మరికొందరికి అవకాశం కల్పించారు. జిల్లా పార్టీ అధికార ప్రతినిధిగా కొలేటి. భవాని శంకర్ (పినపాక), జిల్లా పార్టీ అధికార ప్రతినిధిగా పులిగల్ల. మాధవరావు (ఇల్లందు), జిల్లా పార్టీ అధికార ప్రతినిధిగా ఉపాధ్యాయుల. సూర్యప్రకాష్ (అశ్వారావుపేట)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆయన తెలియజేశారు. కాగా ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీలో ఉన్న పదవులను భర్తీ చేసి పార్టీని మరింత బలోపేతం చేసే పనిలో నిమగ్నమయ్యారు బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారావు. జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పార్టీలో పదవుల పండుగ ఆవిష్కరించడంతో బీఆర్ఎస్ పార్టీ నాయకుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.




### ప్రజలకు వెలుగు పంచి

## మేము చీకట్లో జీవిస్తున్నాం

- ఆర్టిజన్ సమస్యల గురించి స్పందించాలని వినతి
- యాజమాన్యం స్పందించినందుకే సమ్మెకు వెళ్తున్నామని పిలుపు
- టేకులపల్లి సబ్ డివిజన్ చేసిన నాయకులు

**శామ్, ఏప్రిల్10(కెరటం ప్రతినిధి)**

ప్రతిక్షణం ప్రజలకు విద్యుత్‌లో ఎటువంటి అంతరాయం లేకుండా వెలుగు పంచేందుకు మేము చీకట్లో జీవిస్తున్నామని, ప్రభుత్వం విద్యుత్ సంస్థ యజమాన్యం తమ సమస్యలు కనీసం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని టేకులపల్లి సబ్ డివిజన్ నాయకులు హట్కర్ దేవా ప్రసాద్, జర్పుల రాజేందర్, దేవ్ సింగ్ లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం వారు పత్రికలను విడుదల చేసిన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యుత్ సంస్థ యజమాన్యం విద్యుత్ శాఖ విధులు నిర్వహిస్తున్న తమకు నాలుగు సంవత్సరాలకు ఒకసారి సిబ్బందికి ఇవ్వాల్సిన వేతన సవరణ ఇవ్వడం లేదని, అలాగే విద్యుత్ సంస్థలో ఆర్టిజన్లను న్యాయబద్ధమైన డిమాండ్లను, విద్యుత్ సంస్థలు పనిచేస్తున్న 23667 ఆర్టిజన్లను 2017లో రెగ్యులర్ చేశానని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ మాట ఇచ్చారని ఇప్పటివరకు ఆ ప్రక్రియ ముందుకు సాగకపోవడం దారుణం అన్నారు. ఆర్టిజన్లను కన్వర్షన్ ఇవ్వాలని, ఒకే సంస్థలు వేరు వేరు రూల్స్‌లో ఉండకూడదని వారు చెప్పారు. అలాగే విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న 6500 మంది మీటర్ రీడర్స్ అండ్ మ్యాన్ పిసిరెడ్లు స్టోర్ కీపర్‌లను ఆర్టిజన్‌గా గుర్తిం చాలి. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది హట్కర్ దేవా ప్రసాద్, దేవుడు దేవ్ సింగ్, లక్ష్మీనారాయణ, జర్పుల రాజేందర్ పవన్ అబ్దుల్లా పాల్గొన్నారు.

# టీఎస్ పీఎస్సీ పేపర్ లీకేజీపై ముఖ్యమంత్రి స్పందించాలి

- నేడు హైదరాబాద్లో జరిగే విద్యార్థి, నిరుద్యోగ మహాదీక్షను జయప్రదం చేయండి
- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లిక్కి బాలరాజు




**శామ్, ఏప్రిల్10(కెరటం ప్రతినిధి)**

టీఎస్ పీఎస్సీ పేపర్ లీకేజీపై ముఖ్యమంత్రి స్పందించాలని, నేడు హైదరాబాద్లో జరిగే విద్యార్థి, నిరుద్యోగ మహాదీక్షను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లిక్కి బాలరాజు అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో స్థానిక కొత్తగూడెం పట్టణ కేంద్రంలోని టీచర్స్ భవన్‌లో టీఎస్ పీఎస్సీ పేపర్ లీకేజీ అంశంపై విద్యార్థి, నిరుద్యోగ జిల్లా స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సెమినార్‌కు ఎస్ఎఫ్ఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి మంద నాగకృష్ణ అధ్యక్షత వహించారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లిక్కి బాలరాజు ప్రధాన వక్తగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత జీవితాల పట్ల నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. టీఎస్ పీఎస్సీ ఏఈ, గ్రూప్-1 పేపర్లు లీకై రాష్ట్రంలో విద్యార్థి, నిరోద్యోగ యువత తీవ్ర మానసిక ఒత్తిడికి లోనౌతుంటే వారికి భరోసా కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కనీసం స్పందించరా అని అడిగారు. టీఎస్ పీఎస్సీలో 30 లక్షల మంది వన్ టైం రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వీరందరిలో ఈ లీకేజీతో చదివితే ఉద్యోగం వస్తుందో, రాదోనన్న అభద్రతాభావం ఏర్పడిందన్నారు. ఉద్యోగ నియామకాలు చేపట్టే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లోనే 450 పై చిలుకు ఉద్యోగాలు అవసరం ఉంటే కేవలం 80 ఉద్యోగాలతో కాలం వెళ్ళదీస్తున్నారని అన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతాయనీ ముఖ్యమంత్రి స్పందించే వరకూ తమ పోరాటం ఆపబోమన్నారు. లీకేజీపై హైకోర్ట్ సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లీకేజీ వలన నష్టపోయిన ప్రతీ నిరుద్యోగ యువతకు ప్రతీ నెలకు 20000 ఇవ్వాలనీ, రాష్ట్రంలో ప్రతీ యేటా ఉద్యోగాల క్యాలెండర్ ప్రకటించి నియామకాలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. వరుస పోటీ పరీక్షల మరియు పదవ తరగతి పేపర్ లీకేజీలలో రాజకీయ కుట్ర కోణంలోనూ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రేపు హైదరాబాద్ ఎస్వీకే, సుందరయ్య పార్క్ వద్ద పేపర్ లీకేజీ నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ మహాదీక్ష చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థి, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రా వీరభద్రం, ఎస్ఎఫ్ఐ కొత్తగూడెం డివిజన్ అధ్యక్షులు బోడ అభిమిత్ర, జిల్లా కమిటీ సభ్యులు జమ్మి యశ్వంత్, వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

